**File No.WDASC-SRD0BLV(IV)/1/2021-SD(SD)-WDASCKRNL**

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## విభిన్న ప్రతిభావంతుల(వికలాంగుల) బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రకటన

## నోటిఫికేషన్ నెం.ఎ/యస్.ఆర్.డి./234/2020

వివిధ శాఖలలోని విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల) బ్యాక్‌లాగ్ ఉద్యోగ నియామకం గురించి కర్నూలు జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థుల నుండి ఈ క్రింది తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వు చేయబడిన బ్యాక్‌లాగ్ పోస్టులకై ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు అహ్వానించడమైనది. ధరఖాస్తులు స్వీకరించు తేది:02 .03.2021 నుండి 15 పని దినాలు అనగా చివరి తేది:20 03.2021 సాయంత్రం 5.00 గంటలలోపు(కార్యాలయపు పని దినములలో) సహాయ సంచాలకులు,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, కలెక్టర్ కాంప్లెక్స్, కర్నూలునకు సమర్పించవలెయును.

### డి.యస్.సి.పరిధిలోని ఉద్యోగాల సంఖ్య: (07) వాటికి అవసరమైన విద్యార్హతలు

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | అంధులు | బధిరులు | శారీరక (చలన) వికలాంగులు | యం.డి. (ఆటిజం, మేధోవైకల్యం, నిర్దిట అభ్యాసం వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యము గల చెవిటి - అంధులతో | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 01. | (1) సూపరిన్‌టెండెంట్ ఇంజనీరు,టి.జి.పి. సర్కిల్, నంద్యాల. (బధిరులు)<br>(2) జిల్లా పంచాయితి కార్యాలయము, కర్నూలు. (శారీరక వికలాంగులు) | జూనియర్ అసిస్టెంట్ | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయమునుండి ఎదైనా డిగ్రీ (గ్రాడ్యుయోషన్) ఉత్తీర్ణత మరియు యం.యస్. ఆఫీస్ నందు కంప్యూటర్ పరిజ్ఞానముతో. | - | 1-జనరల్ | 1-జనరల్ | - | 02 |
| 02. | జిల్లా ఆడిట్ కార్యాలయము, స్టేట్ ఆడిట్, కర్నూలు (బధిరులు) | జూనియర్ ఆడిటర్ | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయమునుండి ఎదైనా డిగ్రీ (గ్రాడ్యుయోషన్)ఉత్తీర్ణత మరియు యం.యస్.ఆఫీస్ నందు కంప్యూటర్ పరిజ్ఞానముతో | - | 1-జనరల్ | - | - | 01 |
| 03. | (1) సూపరిన్‌టెండెంట్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ సర్కిల్, కర్నూలు (అంధులు)<br>(2) డిప్యూటీ డైరక్టరు, సెరికల్చర్ కార్యాలయము, కర్నూలు.(అంధులు)<br>(3) జిల్లా మేనేజరు, జిల్లా పరిశ్రమల సెంటర్, కర్నూలు. (అంధులు)<br>(4) ప్రొహిబిషన్ అండ్ ఎక్స్‌సైజ్, కర్నూలు (అంధులు) | టైపిస్టు | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయమునుండి ఎదైనా డిగ్రీ (గ్రాడ్యుయోషన్) ఉత్తీర్ణత మరియు టైపు రైటింగ్ఇంగ్లీష్ మరియు తెలుగు నందు హైయ్యర్ గ్రేడ్.(ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డు మరియు శిక్షణ వారిచే జారీ చేయబడిన) | 4- స్త్రీ | - | - | - | 04 |
| | | | మొత్తము | 04 | 02 | 01 | 00 | 07 |

## డి.యస్.సి. పరిధిలోకి రాని ఉద్యోగాల సంఖ్య: (17) వాటికి అవసరమైన విద్యార్హతలు

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | అంధులు | మూగ, చెవిటి వారు | శారీరక (చలన) వికలాంగులు | యం.డి. (ఆటిజం, మేధో వైకల్యం, నిర్ధిట అభ్యాసం వైకల్యం, మానసిక ఆనారోగ్యం, బహుళ వైకల్యము గల చెవిటి – అంధులతో | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 01 | జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయము, కర్నూలు (అంధులు) | ల్యాబ్ టెక్నీషియన్ | **1)** One Year Lab-Technician Course after Intermediate **(OR)**<br>**2)** Two (2) Years Diploma in Medical Lab Technology Course after SSC **(OR)**<br>**3)** B.Sc with Medical Lab Technology as one of the Optional subject **(OR),**<br>**4)** B.Sc with BZC in 1$^{st}$ class/ B.Sc (Life Science) in 1$^{st}$ Class with PG **(OR)** Diploma in Medical Lab Technology issued by NIMS, Hyderabad/SVIMS, Tirupati **(OR)**<br>**5)** P.G Diploma in Clinical Biochemistry Course of the University recognized by the UGC as per G.O.Ms. No. 33 HM&FW(E2), Dept, Dt: 17.01.2000. **(OR),**<br>**6)** Diploma in Transfusion Medicine Technology Training Course issued by the NIMS, Hyderabad, since the said course recognized by the Govt. of AP vide G.O.Ms. No. 256, HM&F (E2), Dt: 07.03.1998 **(OR)**<br>**7)** Intermediate vocational course in MLT with one year Clinical Training / apprenticeship training **(OR)**<br>**8)** All the above course must be registered in AP Paramedical Board (as on the Date of Notification) | 1- జనరల్ | - | - | | 01 |

File No.WDASC-SRD0BLV(IV)/1/2021-SD(SD)-WDASCKRNL

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | అంధులు | మూగ, చెవిటి వారు | శారీరక (చలన) వికలాంగులు | యం.డి. (ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాసం వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యము గల చెవిటి - అంధులతో | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 02 | (1) అసిస్టెంట్ డైరక్టర్, హ్యాండ్‌లూమ్స్ మరియు టెక్స్‌టైల్స్, కర్నూలు (అంధులు) (2) జిల్లా ఉపాధి కార్యాలయము, కర్నూలు (అంధులు). (3) కమర్షియల్ టాక్స్ ఆఫీస్-1, నంద్యాల (అంధులు) (4) జిల్లా పంచాయితి కార్యాలయము, కర్నూలు. (బధిరులు)) (5) కమీషనర్, కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్, (బధిరులు) (6) సూపరిన్‌టెండెంట్ ఇంజనీరు,టి.జి.పి. సర్కిల్, నంద్యాల. (శారీరక వికలాంగులు) | కార్యలయపు సబార్డినేట్/ అటెండర్ | 7వ తరగతి ఉత్తీర్ణత. | 3- స్త్రీ | 2-జనరల్ | 1-జనరల్ | - | 06 |
| 03 | (1) కమీషనర్, కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్, (అంధులు) (2) కమీషనర్, ఆదోని మున్సిపాలిటి, (శారీరక వికలాంగులు). (మల్టిపుల్ డిజబులిటి) | పి. హెచ్ వర్కర్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 1- స్త్రీ 1-జనరల్ | - | 1-జనరల్ | 1-జనరల్ | 04 |
| 04 | కమీషనర్, డోన్ మున్సిపాలిటి, (అంధులు మరియు బధిరులు) | పి. హెచ్. స్వీపర్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 1- స్త్రీ | 1- జనరల్ | - | - | 02 |
| 05 | డివిజినల్ ఫారెస్టు కార్యాలయము,(డబ్లూ. యల్.) నంద్యాల డివిజన్ డోన్ మున్సిపాలిటి, (అంధులు) | ఆఫీస్ వాచర్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 1- స్త్రీ | - | - | - | 01 |

**File No.WDASC-SRD0BLV(IV)/1/2021-SD(SD)-WDASCKRNL**

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | అంధులు | మూగ, చెవిటి వారు | శారీరక (చలన) వికలాంగులు | యం.డి. (ఆటిజం, మేధోవైకల్యం, నిర్దిట అభ్యాయసం వైకల్యం, మానసిక ఆనారోగ్యం, బహుళ వైకల్యము గల చెవిటి - అంధులతో | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 06 | జిల్లా విద్యశాఖ, కర్నూలు (అంధులు) | స్వీపర్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 1- స్త్రీ | - | - | - | 01 |
| 07 | కమీషనర్, కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్, (అంధులు) | పార్కు మాలి, | 5వ తరగతి ఉత్తీర్ణత | 1- స్త్రీ, | - | - | - | 01 |
| 08 | కమీషనర్, కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్, (అంధులు) | మజ్దూరు | 5వ తరగతి ఉత్తీర్ణత | 1- స్త్రీ | - | - | - | 01 |
| | | | మొత్తము | 11 | 03 | 02 | 01 | 17 |

ఆన్‌లైన్ ధరఖాస్తు, అర్హతలు, నియమ నిబంధనలు మరియు ఇతర వివరములు www.kurnool.ap.gov.in నందు వుంచబడినది. మరింత సమచారము కొరకు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, కలెక్టరుకాంప్లేక్స్, కర్నూలు వారి కార్యాలయపు దూరవాణి నెంబరు 08518-277864 నందు సంప్రదించగలరు.

జిల్లా కలెక్టరు,
కర్నూలు

## బ్యాక్‌లాగ్ ధరఖాస్తుకు నియమావళి

- వయస్సు 31.12.2020 నాటికి 18 సంవత్సరాలు పైబడి 52 సంవత్సరాలలోపు వున్న వారు మాత్రమే అర్హులు.
- **వికలత్వము:** ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.యం.యస్.నెం.31 స్త్రీ మరియు శిశు వికలాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ తేది:01.12.2009ని అనుసరించి, సదరం ధృవీకరణ పత్రం మెడికల్ బోర్డుచే ధృవీకరించబడిన అంధులు మరియు శారీరక వికలాంగులకు 40% మరియు ఆపైన వికలత్వము కలిగిన అభ్యర్థులు, బధిరుల క్యాటగిరికి సంబంధించిన వారికి 55% మరియు ఆ పైన వికలత్వము వున్న బధిరులు మాత్రమే అర్హులు.
- **ఎంపిక ప్రక్రియ :** పై తెలుపబడిన డి.యస్.సి.పరిధిలోని ఉద్యోగాలకు ప్రభుత్వ ఉత్తర్వుల జి.ఒ.యం.యస్. నెం. 74 సాధారణ పరిపాలన (సర్వీసెస్-ఎ) డిపార్టుమెంటు తేది: 14.07.2007 ప్రకారము సదరు ఉద్యోగానికి నిర్దేశించబడిన విద్యార్హతల నందు అత్యధిక మార్కుల శాతము పొందిన వారిని ఎంపిక చేయడం జరుగుతుంది.
- పై తెలుపబడిన డి.యస్.సి.పరిధిలోనికి రాని ఉద్యోగాలకు ఈ క్రింది అంశాలను పరిగణలోనికి తీసుకొని వాటిని క్రోడీకరించి నిర్దేశించిన వాటిలో అత్యధిక మార్కులు పొందిన వారు ఎంపిక చేయబడుదురు.
  **వయస్సుకు =20 మార్కులు, వికలత్వనికి =20 మార్కులు, ఎంప్లామెంట్ సీనియారిటికి =10 మార్కులు, మొత్తం = 50 మార్కులకు అనగా**

  **వయస్సు :** 52 సంవత్సరాల అత్యధిక వయస్సులో నుండి మైనర్ వయస్సును తీసివేసి పూర్తియైన ఒక సం.నికి 0.59 మార్కులు (52-18 = 20/34=0.59)

  **వికలత్వపు శాతము :** అంధులు మరియు శారీరక విభిన్న ప్రతిభావంతులకు 100% లో నుండి 40% అనర్హత వికలత్వాని తీసివేసి ఒక శాతానికి 0.33 మార్కులు. (100-40 = 20/60 = 0.33),

  **బధిరులకు :**100% లో నుండి 55% అనర్హత వికలత్వాన్ని తీసివేసి ఒక శాతానికి 0.44 మార్కులు. (100-55 = 20/45 = 0.44).

  **ఎంప్లామెంట్ సీనియారిటికి :** ఎంప్లామెంట్ సీనియారిటి 34 సంవత్సరాలు వుంటే 10 మార్కులు. (52-18 = 34) 10/34 = 0.29
- మెరిట్ లిస్టు నందు 1 మరియు 2 స్థానములలో వచ్చిన వారిని వికలత్వనికి సంబంధించిన అప్పిలేట్ మెడికల్ బోర్డు, విశాఖపట్టణం వారికి కచ్చితమైన వికలత్వపు శాతమును నిర్ధారించుటకు పంపడము జరుగుతుంది. అట్టి అభ్యర్థులకు ఎటువంటి టి.ఎ.,డి.ఎ. ఈ కార్యాలయము నుండి చెల్లించబడదు. అప్పిలేట్ మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన వికలత్వపు శాతాన్ని పరిగణలోనికి తీసుకొని వారు పొందిన మార్కులు పెరగడం గాని తగ్గడం గాని జరగవచ్చు. అపిలేటు ట్రిబ్యూనలు/మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన అంగవైకల్య శాతమునే పరిగణలోనికి తీసుకొని నియామకం చేయబడును.
- ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.యం.యస్.నెం.52 ఎల్ఇటి డిపార్ట్‌మెంట్, తేది: 19.04.2012 ప్రకారము ఉద్యోగ ప్రకటన తేది నాటికి అభ్యర్థులు తమ పేరును జిల్లా ఉపాధికార్యలయము నందు నమోదు చేసుకొని ఉండవలెయును. నమోదు చేసుకోని వారు ధరఖాస్తు చేసిన యెడల వారికి ఎంప్లాయ్‌మెంట్ సీనియారిటి మార్కులు కేటాయించబడవు.
- విధ్యార్హతలలో పొందిన మార్కుల శాతము ఎదేని ధరఖాస్తుదారునికి సమానముగా వచ్చిన యెడల వారిలో అత్యధిక శాతము వికలత్వము కలిగిన వారికి ప్రాధాన్యత కల్పించబడును.
- డి.యస్.సి. మరియు ఒ.డి.యస్.సి. పరిధిలోని ఉద్యోగాలకు అంధులు మరియు బధిరులైన వారు ఇతర జిల్లాలో విద్యనభ్యసించిన వారు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య.104,తేది:24-3-2000 సాదారణ పరిపాలన (యస్.పి.ఎఫ్.-ఎ) శాఖ ప్రకారము అంధుల మరియు బధిరుల స్థానిక నివాసము నిర్ణయించబడును. అభ్యర్థి వారి తల్లి, తండ్రుల స్థానిక నివాస ధృవీకరణ పత్రము జత పరచవలెను.డియస్‌సి పరిధిలోని ఉద్యోగాలకు నిర్దేశించబడిన విధ్యార్హతలు లేకుండా అంతకన్న అధికంగా చదవుకొన్న వారు ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకొన వచ్చును. నిర్దేశించబడిన విద్యా అర్హత ఉన్న అభ్యర్థులు లభ్యము కాని పక్షమున మాత్రమే వీరి ధరఖాస్తులు ఎంపికకు పరిశీలించబడును.
- డి.యస్.సి. పరిధిలోనికి రాని ఉద్యోగాలకు అంధులు 5వ తరగతి/7వ తరగతి అర్హత లేకున్నా 10వతరగతి నేరుగా చదివినట్లైయితే పైన పేర్కొన ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకొన వచ్చును. కాని 5వ తరగతి/7వ తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు లభ్యము కాని పక్షమున మాత్రమే వీరి ధరఖాస్తులు ఎంపికకు పరిశీలించబడును.

- పైన పేర్కొన్న ఉద్యోగాలకు ఎంపిక ప్రాతిపదికనే కాకుండా ఎంపిక నాటికి ప్రభుత్వము వారిచే జారీ చేయబడు ఉత్తర్వుల మేరకు లోబడి ఉండును.
- రూల్ ఆఫ్ రిజర్వేషన్ జనరల్ రూల్ 22, ప్రభుత్వ ఉత్తర్వులు 2 స్త్రీ మరియు శిశు వికలాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ తేది: 19.02.2020ని అనుసరించి నిర్దేశించడమైనది.
- ఒకే అభ్యర్ధి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్టునకు విడివిడిగా ధరఖాస్తు చేయవలెయును
- **ఆన్‌లైన్ ధరఖాస్తు చేయు విధానము :** ఈ నోటిఫికేషన్ యొక్క పూర్తి వివరాలు www.kurnool.ap.gov.in వుంచడమైనది. సదరు నోటిఫికెషన్ పూర్తిగా చదివి మీ అర్హతలను సరిచూచికొని నియమ నిబంధనలకు లోబడి అభ్యర్ధులు అంతర్‌జాలము url address **"srdaddwknl.ap.gov.in"** నందు **'*'**గుర్తులు వున్న వివరములను తప్పని సరిగా పూరించవలెను.

  (1) అభ్యర్ధి పూర్తి పేరు. (2) తండ్రిపేరు. (3) పూర్తి చిరునామా(పిన్‌కోడ్‌తో సహా). (4) ఏ విధమైన వికలాంగులు(%తో సహా). (5) పుట్టిన తేది.(6) వయస్సు(31-12-2020 నాటికి 52 సంవత్సరములు లోపు ఉండవలయును). (7) విద్యార్హతలు: (ఎ)ధరఖాస్తు చేసుకొన్న ఉద్యోగానికిసంబందించిన అర్హత మార్కులు మాత్రమే).(బి)సాంకేతిక విద్యార్హతలు.(8) కులము (9) ఎంప్లాయ్‌మెంటు కార్డు నెం.మరియు రిజిష్టర్‌డ్ తేదితో పాటు(31-12-2020) నాటికిపూర్తి అయినసంవత్సరాలు). (11) ఫోన్ నెం/సెల్ నెం. (12) నెటివిటి : (అ) స్వంత జిల్లా.(బి) 1వ తరగతి నుండి10వ తరగితి వరకుచదివిన వివరాలు మరియు విద్యా సంవత్సరముతో పాటు పాఠశాల పేరు, చిరునామ మరియు (13) ఇతర వివరాలు. తప్పులు లేకుండా పొందు పరచి సదరు ధరఖాస్తును ప్రింట్ రూపేణ తీసుకొని ధరఖాస్తుకు ఇటీవల తీయించిన పాస్‌ఫోర్ట్ సైజ్ ఒక ఫోటోను ధరఖాస్తుకు అతికించి, ముందు భాగంలో ఇంకుతో అభ్యర్ధి సంతకం చేయాలి మరొక ఫోటో ధరఖాస్తుకు పిన్ చేయాలి. వైద్య ధృవీకరణ పత్రము(సదరం),ఆదార్‌కార్డు, రేషన్ కార్డు, విధ్యార్హత ధృవీకరణ పత్రాలు, స్థిర నివాస ధృవీకరణ (నెటివిటి)(అంధులు, బధిరుల తమ స్వంత జిల్లాలో చదవనిచో వారి తల్లిదండ్రుల స్థిర నివాస ధృవీకరణ పత్రం మరియు ఎంప్లాయ్‌మెంట్ కార్డు జత చేసి గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి నిర్ణీత తేది:20-03-2021 సాయంత్రం 5.00గంటలలోపు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ,కలెక్టర్ కాంప్లెక్స్, కర్నూలు వారికి అందేవిధంగా కవర్‌పై విభిన్న ప్రతిభావంతులు (వికలాంగులు) బ్యాక్‌లాగ్ పోస్టుకు ధరఖాస్తు అని వ్రాసి రిజిష్టర్ పోస్టు ద్వారా గాని, వ్యక్తి గతంగా కాని ఈ కార్యాలయమునకు అందజేయ వలెయును. గడువు ముగిసిన తదుపరి సమర్పించబడే ఎలాంటి ధరఖాస్తులు, ధృవపత్రములు స్వీకరించబడవు.
- ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్ధులు ఈ ప్రకటననుసరించి ధరఖాస్తు చేసుకొనదలిచినచో వారిపై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే ధరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.
- అభ్యర్ధి ఆన్‌లైన్ ద్వారా సమర్పించిన సమాచారమును ధరఖాస్తుకు జత చేసిన ప్రతులతో సరిచూసికొని సరిదిద్దు వెసులుబాటు అభ్యర్ధికి కేటాయించడమైనది. దీన్ని కూడ నిర్ణీత గడవులో ఇవ్వవలెను.
- అభ్యర్ధి చిరునామా మార్పులో గాని లేదా తపాలా శాఖ వారి ఆలస్యమునకు గాని శాఖాపరంగా ఎటువంటి బాధ్యత వహించబడదు.
- పై తెల్పిన పోస్టులు సందర్భానుసారంగా లభ్యతను బట్టి పెరగవచ్చును లేదా తగ్గవచ్చును లేదా ప్రకటన రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్, కర్నూలు వారికి కలవు.
- తప్పుడు సమచారం/ధృవపత్రాలు సమర్పించిన వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు చేపట్టబడునని గ్రహించేది మరియు నియామకం ఎదేని జరిగిన యెడల అది రద్దు పరచబడును.
- పైన పేర్కొనబడిన వివరములు అన్నియు నాకు తెలిసినంత వరకు యదార్ధతమైనవి. వీటిలో ఎమైనా అసత్యమని తేలినచో మీచే గైకొనబడు ఎలాంటి చర్యకైన బాధ్యత వహించెదను అని వ్రాసి అభ్యర్ధి సంతకం తప్పని సరిగా కుడివైపు క్రింది భాగము నందు చేయవలెయును.

gned by G Veerapandian
ate: 25-02-2021 18:24:30
eason: Approved

**జిల్లా కలెక్టరు,**
**కర్నూలు**